# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

శుక్రవారం | 4 జూలై 2025 | పేజీలు 8




సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో కంటైనర్ తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు..



దుండిగల్ తహశీల్దార్ మతీన్ ఆధ్వర్యంలో కంటైనర్ తొలగింపు..

# సర్వే నెంబర్ 227లో...
# కంటైనర్ తొలగింపు

## ప్రభుత్వ భూమిలో కొత్త కబ్జాదారుల అరంగేట్రం..

- దుండిగల్ గండిమైసమ్మ మండలం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి ఇదో పరాకాష్ఠ..!
- ఫిర్యాదులు వస్తేనో..! మీడియా ప్రశ్నిస్తేనో చర్యలా..?ఇదేనా అధికారుల బాధ్యత..?
- బాధ్యాతా రహితంగా విధుల నిర్వహణ గాలి లో దీపంలా ప్రభుత్వ భూముల పరిరక్షణ..
- 400 గజాల్లో సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు కూల్చివేతలు ఎప్పుడు..?
- చౌరస్తాలో నర్సరీ మొక్కలతో ఒకరు..! కంటైనర్‌తో మరొకరు..!
- కబ్జాదారుల విధానం మారినా..! ధ్యేయం మాత్రం ఆక్రమణే..!

- ఒకరు జీపిఏ చేసుకున్నామని.. మరొకరు అన్నపూర్ణ వెంచర్ అని..!
- పాతా కబ్జాదారుల కేసు 25 ఏళ్ళుగా హైకోర్టులో పెండింగ్, కలెక్టర్‌కి డైరెక్షన్..
- మేడ్చల్ కలెక్టరేట్‌లో రేపు వాయిదా..? ఈ నేపథ్యంలో కంటైనర్ ఏర్పాటుకు అర్థం..
- స్థానికుల ఫిర్యాదు..! మీడియా ప్రశ్నించిన వెంటనే తహశీల్దార్ ఆధ్వర్యంలో చర్యలు..

-2 లో

బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిని..! కబ్జాదారులకు అప్పగించే కార్యక్రమం మాత్రమే మిగిలింది.. అనడంలో అతిశయోక్తి కాదు..ఇప్పటికే ఒకవైపు సంబంధిత 227 ప్రభుత్వ భూమిని కొందరికి ధరణీ రిజిస్ట్రేషన్‌లు, పట్టా పాసు బుక్కులు, నాలా కన్వర్శన్‌లు, మేడ్చల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో నేటికీ రిజిస్ట్రేషన్‌లు.. మరోవైపు సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుకు నోటీసులు ఇచ్చిన దుండిగల్ తహశీల్దార్, చర్యలకు జాప్యం.. తాజాగా బేస్మంట్ నిర్మాణాలు కూల్చివేసిన తహశీల్దార్, నర్సరీలతో ఆక్రమణపై చర్యలు పెండింగ్.. ఉన్నతాధికారులు ఆదేశించినా, బేఖాతర్..! సందిట్లో సడేమియలా 227లో రంగంలోకి కొత్త కబ్జాదారుల కంటైనర్ ఏర్పాటు..! అన్నపూర్ణ వెంచర్ స్థలం అంటూ మరోకరు ఫిర్యాదు.. “తిలాపాపం తలాపిడికెడు” అన్న చందంగా తయారైన 227 ప్రభుత్వ భూమి పరిస్థితి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 3:**



కంటైనర్‌ను క్రేన్‌తో భద్రంగా తరలిస్తున్న దృశ్యం..

# బనకచర్లపై రాహుల్ మౌనం కుట్రపూరితం



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రైతుల నోట్లో మట్టి కొట్టే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మౌనంగా ఉండడం ముమ్మాటికి కుట్రే అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. గోదావరిలో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన వాటాను రేవంత్‌రెడ్డి తన గురువు చంద్రబాబుకు ధారాదత్తం చేస్తుంటే..ఆపకుండా రాహుల్‌తో పాటు కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తోందని ఆరోపించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్‌గాంధీ ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కేటీఆర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ‘గత ఏడాది కాలంలో ఒక్కనాడూ పార్లమెంట్‌లో తెలంగాణ సమస్యల మీద రాహుల్ నోరు విప్పలేదు. కాళేశ్వరం లేదా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా,

-3 లో

# పర్యావరణ పరిరక్షణకు కేంద్రం కృషి

**హైదరాబాద్ పెన్ పవర్:** పర్యావరణ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, సహాయశాఖ మంత్రి సతీశ్‌చంద్ర దూబేలు అన్నారు. ‘మూతపడిన గనుల్లో పచ్చదనం అభివృద్ధి, స్థానికులకు జీవనోపాధి’ అనే అంశాలపై సింగరేణి కాలరీస్ కంపెనీ, కోల్ ఇండియా లిమిటెడ్‌లు హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థతో కేంద్ర మంత్రుల సమక్షంలో గురువారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనంలో అవగాహన

-3 లో



# సర్వే నెంబర్ 227లో.. కంటైనర్ తొలగింపు..



227 ప్రభుత్వ స్థలంలో నోటీసులు ఇచ్చిన సురేందర్ రెడ్డి, అక్రమ షెడ్డు.. చర్యలు నిల్..


227లో నర్సరీతో ఆక్రమణ, అధికారులకు చెప్పినా చర్యలు శూన్యం..


కంటైనర్ కింద బేస్మంట్ నిర్మాణాన్ని పూర్తిగా తొలగిస్తున్న జేసిబి..


**పాత కబ్జాదారుల కేసు తేలనే లేదు.. కొత్త కబ్జాదారుల రంగప్రవేశం, అధికారులను కలవర పెడుతోంది.. రేపటి కేసు వాయిదాతో 227 ప్రభుత్వ భూమి తమ సొంతం అవుతుందనే ధీమాతో ఉన్న ఆనంద సమయంలో..! కొత్త కబ్జాదారులు అట్టహాసంగా కంటైనర్ ఏర్పాటును, ఏదో రకంగా అధికారులు తొలగించారు.. కానీ నోటీసులు ఇచ్చిన సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు, అదే ప్రభుత్వ భూమిలో రూ.60 లక్షలు ప్రభుత్వ నిధులు వెచ్చించి సీసీరోడ్డు నిర్మాణం వెనుక, జిల్లా కలెక్టర్, దుండిగల్ తహశీల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు తెలుస్తోంది.. అందుకే ఈ రెండు ఆక్రమణలపై నేటికీ చర్యలు తీసుకోకపోవడం అధికారులు త్వరలో కబ్జాదారులకు పట్టం గట్టేందుకు సిద్ధం అవుతున్నారని మకేతాలు ఇస్తున్నారా..? అసలేం జరగబోతోందో ఆదివారం వరకు వేచి చూడాల్సిందే.**

- మొదటి పేజీ తరువాయి

దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిపై..! హైకోర్టు ఉత్తర్వులతో, మేడ్చల్ కలెక్టరేట్‌లో విచారణపై రేపు (జూలై 5న) వాయిదా ఉండగా..! అదే 227 లోని మరోచోట కొత్త కబ్జాదారుల కంటైనర్ ఏర్పాటు, రెవెన్యూ అధికారులకు తలనొప్పిగా తయారైంది.. ఇప్పటికే 227 ప్రభుత్వ భూమిలో కబ్జాదారుల ఆక్రమణలు, అక్రమ కట్టడాలకు తోడు..! ఈ కంటైనర్‌తో ఆక్రమణపై, అటు స్థానికులు నుండి, ఇటు మీడియా నుండి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్ళడంతో, రెవెన్యూ కూల్చివేతలు సవాలుగా మారాయి.. దుండిగల్ తహశీల్దార్ మతీన్, భారీ పోలీసు భద్రతతో వెళ్ళి కంటైనర్ తొలగించి, బేస్మంట్ కూల్చివేశారు.. రెవెన్యూ అధికారుల ఉద్దేశం ఏమిటో తెలియదు కానీ..! కబ్జాదారులకు మాత్రం నష్టం వాటిల్ల కుండా జాగ్రత్త వహించినట్లు తెలుస్తోంది.. గంతంలో కంటైనర్‌లను ధ్వంసం చేసిన రెవెన్యూ అధికారులు..! ఈసారి కంటైనర్‌ను డ్యామేజ్ చేయకుండా భద్రంగా క్రేన్‌లతో తరలించినట్లుగా, తెలుస్తోంది..

## నోటీసులిచ్చిన సురేందర్ రెడ్డి షెడ్డుపై చర్యలెప్పుడు సారు..?

బహదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో నిర్మించిన సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుకు, దుండిగల్ తహశీల్దార్ మతీన్ నోటీసులు జారీచేసి, ఏడాది దాటినా, చర్యలు మాత్రం మొరాయిస్తున్నాయి.. అధికారులకు ఏ మేరకు ముడుపులు ముట్టాయో కానీ..! రెండుసార్లు కూల్చివేతలకు వెళ్ళిన అధికారులు, మొక్కుబడి చర్యలతో వెనుదిరిగారు.. అరిగిపోయిన రికార్డులా ఒకటే సమాధానం.. అదే నిర్లక్ష్య వైఖరి.. ఏదిఏమైతేనేమి కబ్జాదారులకు సహకరించడమే దుండిగల్ రెవెన్యూ అధికారుల ధ్యేయంగా విధులు..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 2 days show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq.yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

07/5/24
Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

9951944277

దుండిగల్ తహశీల్దార్ ఇచ్చిన నోటీసు..

# బనకచర్లపై రాహుల్ మౌనం కుట్రపూరితం

- మొదటి పేజీ తరువాయి
కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీల గురించి కేంద్రాన్ని నిలదీయలేదు. విభజన చట్టంలో ఉన్న ఐటీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్‌ను 2015లోనే మోదీ ప్రభుత్వం రద్దు చేసినా పత్తాను పలికారు. బొగ్గు బ్లాకులను కేటాయించకుండా తెలంగాణ కొంగు బంగారం సింగరేణినే మాయం చేయాలనుకున్న మోదీ ప్రభుత్వ కుట్రలపై ఏ రోజూ రాహుల్ మాట్లాడలేదు' అని ఆరోపించారు. కేసీఆర్ ఆలోచనకు అనుగుణంగా జులై 3, 2015న మొదలైన హరితహారంతో తెలంగాణ పచ్చని స్వర్గసీమగా మారిందని కేటీఆర్ మరో ప్రకటనలో తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు కేంద్రం కృషి

- మొదటి పేజీ తరువాయి
ఒప్పందం కుదుర్చుకు న్నాయి. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా జరిగిన మైనింగ్‌లలో బొగ్గు తవ్వేసిన 143 గనుల ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందుకోసం ప్రధాన మంత్రి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూతపడిన గనుల్లో పచ్చదనం పెంచడంతో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ముందుకొచ్చిందన్నారు. గనుల ప్రాంతాల్లోని రైతుల భూముల్లో సారాన్ని పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ కమిటీ సభ్యుడు సంజయ్ సైగల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు అనుమానంతోనే పిటిషన్లు: హైకోర్టులో TGPSC వాదన

హైదరాబాద్ పెన్ పవర్:టీజీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్షపై విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది తెలంగాణ హైకోర్టు. గురువారం ( జులై 3 ) విచారణ సందర్భంగా కీలక వాదనలు వినిపించారు టీజీపీఎస్సీ తరపు న్యాయవాది ఎస్. నిరంజన్ రెడ్డి. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదని.. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవమని తెలిపారు.అక్కడ ఉన్న రెండు పరీక్ష కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారని.. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారని అన్నారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నామని..ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారని అన్నారు.అభ్యర్థులు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవని.. కేవలం అపోహలు మాత్రమేనని అన్నారు. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం కాగా.. ఇంగ్లీష్ మీడియం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మీడియం 0.1 శాతంగా ఉన్నారుని వెల్లడించింది టీజీపీఎస్సీ.%రూ%లో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఇంగ్లీష్ మీడియం అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారని.. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం లో అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేసింది. అందరికీ ఎక్స్ ట్రా ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేసినట్లు హైకోర్టుకు తెలిపింది టీజీపీఎస్సీ. ఈ క్రమంలో విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది హైకోర్టు.

# కేసీఆర్ తోనే లెక్క... హరీష్ రావు, కేటీఆర్ తో మాకు సంబంధం లేదు





హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ కీలక నేతలు కేటీఆర్, హరీష్ రావులను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.కేసీఆర్ అసెంబ్లీకి రావాలని.. కేసీఆర్ వస్తే అన్ని అంశాలపై చర్చ జరుపుతామని అన్నారు. హరీష్ రావు, కేటీఆర్ తో తమకు సంబంధం లేదని.. వాళ్ళు లెక్కలోకి రారని.. కేసీఆర్ తోనే లెక్క అని అన్నారు మంత్రి కోమటిరెడ్డి.కేసీఆర్, తాము ఉద్యమంలో పనిచేశామని.. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. హరీష్ రావు ఉత్తి ఎమ్మెల్యే మాత్రమే అని.. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కాదని అన్నారు కోమటిరెడ్డి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి తమ తప్పు ఒప్పులను చెప్పాలని అన్నారు. కేసీఆర్ సలహాలు ఇస్తే స్వీకరిస్తామని.. తప్పులను చూపిస్తే సరిదిద్దుకుంటామని అన్నారు. కేసీఆర్ తోనే తమకు లెక్క అని.. హరీష్ రావు ఎవరో నాకు తెలీదని అన్నారు. రాష్ట్రంలో ట్రాఫిక్ సమస్యపై ప్రెస్ మీట్ లో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ట్రాఫిక్ రద్దీగా ఉన్న రోడ్లను గుర్తించి ప్రేయార్టీ బేస్ పై హ్యామ్ మోడల్ లో రోడ్లను వేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. సీఎంతో చర్చ జరిపి ఈ నెలాఖరు వరకు 15 ప్యాకేజీలు వరకు సెప్టెంబర్ లో పనులు మొదలు పెట్టాలని భావిస్తున్నట్లు తెలిపారు కోమటిరెడ్డి.

దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో హ్యామ్ మోడల్ రోడ్లు వేశారని.. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 6వేల 500 కోట్ల రూపాయలను రోడ్ల కోసం విడుదల చేశామని అన్నారు. రూ. 15వందల కోట్లతో అప్రోచ్ రోడ్లు లేకుండా గ్రామాలకు లింక్ బ్రిడ్జ్ లు గత ప్రభుత్వం కట్టిందని అన్నారు కోమటిరెడ్డి. రూ. 350 కోట్లతో అప్రోచ్ రోడ్లను వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. సింగిల్ రోడ్లను పునరుద్ధరణ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు మంత్రి కోమటిరెడ్డి.

వచ్చే ఎన్నికల నాటికి పెండింగ్ రోడ్లు, హ్యామ్ రోడ్లను పూర్తి చేసి..దేశానికి ఆదర్శంగా నిలుస్తామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల ద్వారా మరణించే వారి సంఖ్యలో ప్రపంచంలోనే ఇండియా మొదటిదని.. దేశంలో తెలుగు రాష్ట్రాలు మొదటి స్థానాల్లో ఉన్నాయని అన్నారు. విజయవాడ రూట్ లో ఆక్సిడెంట్ బ్లాక్ స్పాట్ ను గుర్తించామని.. పనులు నడుస్తున్నాయని అన్నారు. కేసీఆర్ కాంట్రాక్టర్లకు రూ. 3400 కోట్ల రూపాయల బకాయిలు పెట్టి వెళ్ళిపోయారని.. గడిచిన ఐదేళ్లుగా ఒక్క రోడ్డు కూడా వెయ్యలేదని అన్నారు కోమటిరెడ్డి. ట్రిపుల్ ఆర్ పై నితిక్ గడ్కారీ, ప్రధాన మంత్రి ని కలుస్తానని.. ట్రిపుల్ ఆర్ కోసం 96 శాతం ల్యాండ్ అక్విజిషన్ చేశామని.. కొత్త టెండర్లు పిలుస్తామని అన్నారు కోమటిరెడ్డి. సదరన్ పార్ట్ ట్రిపుల్ ఆర్ ప్రాసెస్ త్వరలోనే మొదలు పెడతామని.. రీజినల్ రింగ్ రోడ్డు ను మూడేళ్లలో పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నామని అన్నారు. 40:60 శాతం ప్రకారం హ్యామ్ రోడ్లు %బీనా% మోడల్ లో అందుబాటులోకి రాబోతున్నాయని.. హ్యామ్ రోడ్లలో టోల్ అనే ప్రసక్తే లేదని.. కేవలం రెండు రూట్ లలో మాత్రమే టోల్ ప్రపోజల్ ఉందని అన్నారు కోమటిరెడ్డి.

# ఐటీనే కాదు.. బంగారం అన్నా ఇక హైదరాబాద్ సిటీనే : సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్ పెన్ పవర్:గురువారం ( జులై 3 ) మలబార్ జెమ్స్ అండ్ జ్యూవెలరీ తయారీ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్కో రంగంలో హైదరాబాద్ సిటీ అభివృద్ధిలో పరిశ్రమల్లో దూసుకుపోతోందని అన్నారు. హైదరాబాద్ అంటే ఐటీనే కాకుండా బంగారానికి కూడా ఇకపై హైదరాబాద్ బ్రాండ్ కానుందని అన్నారు. హైదరాబాద్ అంటే ఐటీనే కాకుండా ఫార్మా, రియల్ ఎస్టేట్, బల్క్ డ్రగ్స్ లోనూ హైదరాబాద్ సిటీ తన ప్రత్యేకతను చాటుకుందని.. ఇప్పుడు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్ హైదరాబాద్ లో రావటం అనేది శుభ పరిణామని అన్నారు. పెట్టుబడులు తీసుకురా వటమే కాకుండా పారిశ్రామికవేత్తలకు మంచి అనువైన వాతావరణం కూడా తెలంగాణలో ఉందని అన్నారు సీఎం రేవంత్. ఇండస్ట్రియల్, ఇన్వెస్ట్ మెంట్ పాలసీలు గత 30 ఏళ్లుగా స్థిరంగా కొనసాగుతున్నాయని.. ప్రభుత్వాలు మారినా వాటిలో మార్పు లేకుండా మరింత మెరుగ్గా ముందుకు తీసుకెళ్లినట్లు వివరించారు సీఎం రేవంత్. హైదరాబాద్ లో నాలుగో నగరం నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నామని.. మహేశ్వరం ప్రాంతం నాలుగో నగరం అభివృద్ధి చెందుతుందని అన్నారు.నాడు కులీ కుతుబ్ షాహీలు హైదరాబాద్ సిటీని నిర్మిస్తే..నిజాం నవాబులు హైదరాబాద్, సికింద్రాబాద్ నిర్మించారని అన్నారు.ఆ తర్వాత చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డిలు సైబరాబాద్ మూడో సిటీని నిర్మించారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతుందని అన్నారు సీఎం రేవంత్. మహేశ్వరంలో నియోజకవర్గం పరిధిలో 30 వేల ఎకరాలతో ప్రపంచంలోని అధునాతమైన నగరం నిర్మాణం కాబోతోందని అన్నారు సీఎం రేవంత్.

తెలంగాణలో హైదరాబాద్ ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని.. మలబార్ తయారీ యూనిట్ ను మహేశ్వరంలో ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను డిసెంబర్ 9న ఆవిష్కరించబోతున్నామని.. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నామని అన్నారు సీఎం రేవంత్. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలను మార్చుకోలేదని.. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళు తున్నామని అన్నారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు సీఎం రేవంత్. తెలంగాణపై నమ్మకం ఉంచిన మలబార్ గ్రూప్ కు అభినందనలు తెలుపు తున్నానని అన్నారు సీఎం రేవంత్.

# బెంగళూరు కేఫ్‌లో ఘోరం: ఎక్స్ట్రా కాఫీ కప్పు ఇవ్వలేదని సిబ్బందిపై దాడి..

**హైదరాబాద్ పెన్ పవర్:**ఐటి రంగానికి పేరుపొందిన బెంగళూరులో తాజాగా మరో ఘటన వెలుగు చూసింది. బెంగళూరులోని శేషాద్రిపురంలో 'నమ్మ ఫిల్టర్ కాఫీ' కేఫ్‌లో నిన్న సాయంత్రం ఒక దారుణ ఘటన చోటుచేసుకుంది. ఎక్స్ట్రా కాఫీ కప్పు ఇవ్వడానికి నిరాకరించిన కేఫ్ సిబ్బందిపై కొందరు కస్టమర్లు దాడి చేశారు. ఈ సంఘటన సేవా రంగంలో పనిచేసే ఉద్యోగులపై పెరుగుతున్న దాడులను మరోసారి తెరపైకి తెచ్చింది.



వివరాల్లోకి వెళ్తే కొందరు కస్టమర్లు కలిసి వచ్చి ఒక కాఫీ ఆర్డర్ చేసి తరువాత కాఫీ షేరింగ్ చేసుకుకుందామని మరో ఎక్స్ట్రా ఖాళీ కప్పు అడిగారు. అయితే, కంపెనీ నిబంధనల ప్రకారం ఎక్స్ట్రా కప్పు ఫ్రీగా ఇవ్వడానికి కుదరదని కేఫ్ ఉద్యోగి చెప్పారు. కావాలంటే ఎక్స్ట్రా ఛార్జ్ చేసి కప్పు కొనాలని సూచించారు. దీనికి ఆగ్రహించిన కస్టమర్లు మొదట మాటలతో తిడుతూ, ఆ తర్వాత భౌతిక దాడికి పాల్పడ్డారు.

సీసీటీవీలో రికార్డయిన దాడి దృశ్యాలు : ఈ దాడి మొత్తం దృశ్యాలు కేఫ్‌లోని సీసీటీవీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ఫుటేజీలో కేఫ్ ఉద్యోగి కస్టమర్లకు వివరించడానికి ప్రయత్నిస్తుండగా అతని తలపై దాడి చేయడం, తరువాత అతని ముఖంపై గాయపర్చడం, కడుపులో పలుమార్లు తన్నడం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతోంది. అంతేకాదు ఈ ఘటనపై ప్రజల నుండి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఫ్రంట్‌లైన్ ఉద్యోగులను రక్షించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

పోలీసుల దర్యాప్తు: ఈ ఘటనపై శేషాద్రిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఇప్పటికే పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు కూడా ప్రారంభించారు. దాడికి పాల్పడిన వారి గుర్తింపు ఇంకా నిర్ధారించనప్పటికీ, నిందితులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడానికి సీసీటీవీ ఫుటేజీని విశ్లేషిస్తున్నామని పోలీస్ అధికారులు తెలిపారు.

కార్మికులపై పెరుగుతున్న దాడులు: ఇటీవలి కాలంలో బెంగళూరులో ఇలాంటి హింసాత్మక ఘటనలు చాలా చోటు చేసుకున్నాయి. కస్టమర్ల ఆగ్రహం, డెలివరీ సిబ్బంది పై అహంకారం, ఆటో డ్రైవర్లతో ప్రాంతీయ బాషా విభేధాలు ఇలా చాల రకాల దాడులు పెరుగుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో ప్రజలు కనీస మర్యాద లేకుండా హింసాత్మక ధోరణిని అలవాటు చేసుకుంటున్నారని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగ కొరత, ఎక్కువ పని గంటలతో సతమతమవుతున్న సేవా పరిశ్రమకు ఉద్యోగుల భద్రత మరో సవాలుగా మారాయి.


## భారత్ పెట్రోల్ బంకులో మంటలు.. హైదరాబాద్‌లో ఘటన.. కారుకు పెట్రోల్ కొట్టించుకుని వెళుతుండగా..



**హైదరాబాద్ పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లా: కాటేదాన్ పారిశ్రామికవాడలో రబ్బర్ కంపెనీలో ఫైర్ జరిగిన ఘటన మరువకముందే మళ్ళీ మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న భారత్ పెట్రోల్ పంపులో ఇలాంటి ఘటనే జరిగింది. అయితే అదృష్టవశాత్తూ పెను ప్రమాదం తప్పింది. రెనాల్ట్ క్విడ్ కారు పెట్రోల్ పోయించుకొని వెళ్తున్న క్రమంలో పెట్రోల్ బంకులోనే కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే ఈ విషయాన్ని గమనించిన పెట్రోల్ బంక్ సిబ్బంది ఫైర్ సిలిండర్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. షాద్ నగర్ నుంచి దిల్ సుఖ్ నగర్ వెళ్తున్న సుదర్శన్ అనే వ్యక్తి మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పక్కన భారత్ పెట్రోల్ పంపులు పెట్రోల్ పోయించుకొని వెళ్తున్న క్రమంలో మంటలు చెలరేగినట్లు పోలీసులు తెలిపారు. మంటలు అంటుకున్న సమయంలో పెట్రోల్ బంకులో కొన్ని వాహనాలు పెట్రోల్ పోయించుకుంటున్నాయి. దీంతో వాహనదారులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. హైదరాబాద్?లోని సనత్ నగర్?లో కూడా పెద్ద ప్రమాదమే తప్పింది. సనత్ నగర్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్?లో ఓ ఇంట్లో ఉన్న ఫ్రిడ్జ్ ఒక్కసారిగా పేలింది. ఈ ఘటనలో ఇల్లు దగ్ధం అయ్యింది.

అదృష్టవశాత్తు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. హైడ్రా, డీఆర్ఎఫ్ సిబ్బంది వచ్చే లోపే ఇంట్లో వస్తువులన్నీ పూర్తిగా దగ్ధం అయ్యాయి. సత్యనారాయణకు అనే వ్యక్తికి చెందిన ఇంట్లో జూలై 3న ఉదయం ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇల్లంతా వ్యాపించాయి. ఇంట్లో ఉన్న సామాన్లు పూర్తిగా కాలిపోయాయి. అయితే ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.

## మతాలను కించపరుస్తూ పోస్ట్.. రూ.22 లక్షల జాబ్ ఆఫర్ రిజెక్ట్ చేసిన కంపెనీ, జాగ్రత్తయ్యా..!




**హైదరాబాద్ పెన్ పవర్:**భారతీయ స్టార్టప్ సీఈవో ఒక అభ్యర్థికి ఆఫర్ చేసిన రూ.22 లక్షల వార్షిక ప్యాకేజీ ఉద్యోగాన్ని వెనక్కి తీసుకోవటం ప్రస్తుతం వ్యాపార ప్రపంచంలో చాలా మంది దృష్టిని ఆకర్షిస్తోంది. వృత్తిపరంగా అవసరమైన స్కిల్స్ ప్రదర్శించాడు. ఉద్యోగం సంపాదించాడు. అయితే అభ్యర్థి తన లింక్డ్ఇన్ ఖాతాలో మతాలను అవమానించే విధంగా చేసిన కామెంట్స్ చేయటం గమనించిన స్టార్టప్ వ్యవస్థాపకుడు వెంటనే తమ జాబ్ ఆఫర్ రిజెక్ట్ చేశారు.వాస్తవానికి చాలా మందిని ఇంటర్వ్యూ చేసినప్పటికీ ఎవ్వరూ సెలక్ట్ కాని సమయంలో ఈ అభ్యర్థి తమను సంప్రదించినట్లు జాబీ వ్యవస్థాపకుడు మొహమద్ అహ్మద్ భాటి చెప్పారు. చాలా మంది జూనియర్ డెవలపర్ పోస్టుకు వచ్చిన అభ్యర్థులు ఎక్కువగా ఏఐపై ఆధారపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. అసలు తాము చేస్తున్న పనికి వెనుక ఉన్న లాజిక్ కూడా తెలుసుకోకుండా వారు కాపీ పేస్ట్ చేయటంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దీని తర్వాత వచ్చిన వ్యక్తి ఎంపికయ్యాడని, తాము ఆఫర్ లెటర్ కూడా అందించినట్లు కంపెనీ చెప్పింది. వాస్తవంగా తాము అనుకున్న బడ్జెట్ కంటే కూడా రెండు లక్షలు ఎక్కువ ప్యాకేజీని అందించామని వారు చెప్పారు. అయితే ఎంత స్కిల్ ఉన్నప్పటికీ కనీస ఇంగితం లేనివారికి తమ కంపెనీలో ఉద్యోగం ఇవ్వబోమని తాజాగా ఆఫర్ రిజెక్ట్ చేయటంపై కంపెనీ చెబుతోంది. ఎంపికైన అభ్యర్థి బ్యాక్ గ్రౌండ్ వెరిఫికేషన్ చెక్ చేసినప్పుడు తమను నిరాశకు గురిచేశాయని చెప్పింది. లింక్డిన్ ఖాతాలో చేసిన పబ్లిక్ పోస్టులు మతపరమైన నమ్మకాలను కించపరిచేలా ఉన్నాయని కంపెనీ గుర్తించటం వల్లే ఆఫర్ వెనక్కి తీసుకోవాల్సి వచ్చినట్లు తేలింది. అయితే కంపెనీ తీసుకున్న చర్యలపై సోషల్ మీడియాలో మిక్స్ డ్ రియాక్షన్ కనిపించింది. సోషల్ ఖాతాల్లో పోస్టుల ఆధారంగా ఉద్యోగ అవకాశాన్ని వెనక్కి తీసుకోవటం సరికాదని కొందరు అంటుండగా.. మరికొందరు మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నారు.

# మీకు మంచి సిబిల్ ఉందా.. అయితే తక్కువ వడ్డీకి హెూం లోన్ ఇస్తున్న 5 బ్యాంకులు ఇవే..




**హైదరాబాద్ పెన్ పవర్:**చాలా కాలం తర్వాత దేశంలో ద్రవ్యోల్బణం అదుపులోకి రావటంతో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల సమావేశంలో వడ్డీ రేట్లను తగ్గించిన సంగతి తెలిసిందే. దీంతో సొంతింటి కల ఉన్న వ్యక్తులు చాలా కాలం తర్వాత తగ్గిన వడ్డీ రేట్లకు రుణాలను పొందాలని ప్లాన్ చేసుకుంటున్నారు. దేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగంలోని బ్యాంకులు బలమైన సిబిల్ స్కోర్ కలిగిన వ్యక్తులకు సరసమైన వడ్డీ రేట్లకే రుణాలను అందించటానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం ఏఏ బ్యాంకులు ఎంత వడ్డీ రేట్లకు హెూం లోన్స్ ఆఫర్ చేస్తున్నాయో ఇప్పుడు పరిశీలిద్దాం..

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా:**

ముందుగా దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 7.50 శాతం ప్రారంభ వడ్డీ రేటుకు గృహ రుణాలను ఆఫర్ చేస్తోంది. రుణగ్రహీతలు రుణ మొత్తంలో 0.35% + GST ప్రాసెసింగ్ ఫీజు రూపంలో భరించాల్సి ఉంటుంది.

**కెనరా బ్యాంకు:**

కెనరా బ్యాంక్ కూడా అత్యుత్తమమైన రేట్లకు హెూం లోన్స్ అందిస్తోంది. అర్హులైన రుణగ్రహీలకు బ్యాంకు కేవలం 7.40 శాతం ప్రారంభ వడ్డీ రేటుతో హెూమ్ లోన్ ఆఫర్ చేస్తోంది. రుణం పొందిన వ్యక్తులు 0.50 శాతం వరకు ప్రాసెసింగ్ ఫీజు భరించాల్సి ఉంటుంది. కనీసం రూ.1500 + GSTనుండి గరిష్టంగా రూ.10,000 + GSTగా ప్రాసెసింగ్ ఫీజు ఉంటుంది.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా:**

మీరు ప్రభుత్వ రంగ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి గృహ రుణాన్ని పరిగణించవచ్చు. ఇక్కడ బ్యాంక్ కేవలం 7.35 శాతం ప్రారంభ వడ్డీ రేటుకు గృహ రుణాన్ని అందిస్తోంది. ప్రాసెసింగ్ ఫీజు గురించి మాట్లాడుకుంటే, మీరు ఇక్కడ నుండి రుణం తీసుకుంటే, మీరు లోన్ మొత్తంలో 0.50%, గరిష్టంగా రూ. 15,000 + GSTచెల్లించాలి.

**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా:**

ప్రభుత్వ యాజమాన్యంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి అర్హులు కేవలం 7.35 శాతం వడ్డీ రేటుకే హెూమ్ లోన్ పొందవచ్చు. ఇందుకోసం సదరు వ్యక్తుల కనీస సిబిల్ స్కోర్ 800 పాయింట్లుగా ఉండాలని బ్యాంక్ నిబంధన చెబుతోంది. ఇందుకోసం రుణ మొత్తంలో 0.50%.. లేదా గరిష్టంగా రూ. 20,000 + GSTని ప్రాసెసింగ్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని కంపెనీ వెల్లడించింది.

**బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర:**


ఇక చివరిగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కూడా 7.35 శాతం ప్రారంభ వడ్డీ రేటుకే హెూమ్ లోన్ ఆఫర్ చేస్తోంది. మహిళలు, రక్షణ సిబ్బందికి గృహ రుణాలపై 0.05 శాతం అదనపు తగ్గింపును కూడా బ్యాంక్ అందుబాటులో ఉంచింది. గృహ రుణాలు తీసుకునే కస్టమర్లు కారు, విద్య రుణాలు తీసుకుంటే డిస్కౌంట్ లభిస్తుందని బ్యాంక్ చెబుతోంది.

# బ్రహ్మోస్ నూర్‌ఖాన్ బేస్ తాకగానే గుండె ఆగింది.. 30 సెకన్లలో మతిపోయింది: పాక్ అధికారి




**హైదరాబాద్ పెన్ పవర్:**భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్ గుండెలపై చేసిన గాయాలు వారాలు గడుస్తున్నా అక్కడి అధికారులను వెంటాడుతూనే ఉన్నాయి. మిలిటరీ ఉద్రిక్తతల సమయంలో భారత్ తన బ్రహ్మోస్ మిసైల్ఉపయోగించి పాకిస్థాన్ లోని నూర్‌ఖాన్ బేస్ పై దాడిచేసినట్లు అక్కడి సీనియర్ ప్రభుత్వ అధికారి తాజాగా అంగీకరించారు. నాలుగు రోజులు కొనసాగిన పరస్పర దాడుల్లో ఇది చాలా కీలకమైన మలుపుగా మారింది. ఈ దాడి పూర్తి స్థాయి అణు దాడికి దారితీస్తుందేమో అని వారు భయబడినట్లు తేలింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రయత్నాలు ఇండియా పాక్ మధ్య అణు యుద్ధాన్ని నివారించాయని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పెషల్ అసిస్టెంట్ రాణా సనాఉల్లా ఖాన్ చెప్పారు. భారత్ నూర్ ఖాన్ బేస్ మీద బ్రహ్మోస్ క్షిపణిని ప్రయోగించినప్పుడు పాక్ ప్రభుత్వం దానిని అనలైజ్ చేసేందుకు కేవలం 30 నుంచి 45 సెకన్ల సమయం మాత్రమే ఉందని చెప్పారు. మిసైల్ ఏదైనా అణు బాంబును కలిగి ఉందా అని నిర్ధారించుకోవాటికి అర నిమిషం సమయమే మిగిలిందన్నారు. ఈ దాడి పాకిస్థాన్ వ్యాప్తంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తించింది. భారత్ అణు ఆయుధాలను మొదట ప్రయోగించకుండా బాధ్యతగా వ్యవహరిస్తుందని తెలిసినప్పటికీ తమకు తక్కువ సమయం ఉండటంతో అది అణు వార్ హెడ్ అని అపార్థం చేసుకునే ప్రమాదం ఉందన్నారు. ఇది పరోక్షంగా అణు యుద్ధానికి దారితీసేదని చెప్పారు. ఒకవేళ అణు దాడి జరిగితే ఎంత ప్రమాదకరమో ఊహించటానికి భయంగా ఉందని ఖాన్ చెప్పారు. ఆ సమయంలోనే యుద్ధాన్ని నివారించటానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలకంగా వ్యవహరించారంటూ చెప్పుకొచ్చారు. భారత్ మాత్రం పాక్ డీజీఎంఒ కాల్ చేసి కాల్పుల విరమణను కోరిందని చెబుతుంటే.. ఖాన్ మాత్రం ట్రంప్ లేకుంటే ప్రపంచం ప్రమాదంలో పడేదంటూ పాత కథ మళ్లీ చెప్పారు. దీనికి ముందు పాక్ ఆర్మీ చీఫ్ ఆసిఫ్ మునీర్ ట్రంప్ కి శాంతి దూతగా నోబెల్ బహుమతి ఇవ్వాలని ఆఫర్ చేశారు. పాక్ రక్షణకు అత్యంత కీలకమైన ఎయిర్ బేస్ నూర్ ఖాన్ రాజధాని ఇస్లామాబాద్ కి కేవలం 10 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న సంగతి తెలిసిందే. అలాగే అణు కార్యకలాపాల పర్యవేక్షణ, భద్రపరిచే కార్యాలయానికి ఇది అత్యంత సమీపంలో ఉండటం కూడా పాకిస్థాన్ కి చెమటలు పట్టించింది.

# పెళ్లైన 10 రోజులకే స్టార్ ప్లేయర్ మృతి: కలిసి కారులో వెళ్తుండగా విషాదం..






**హైదరాబాద్ పెన్ పవర్:**లివర్‌పూల్ స్టార్, పోర్చుగీస్ ఇంటర్నేషనల్ ప్లేయర్ డియోగో జోటా (28) నిన్న కారు ప్రమాదంలో మరణించారు. ఈ ప్రమాదంలో అతని సోదరుడు ఆండ్రీ సిల్వా కూడా ఉన్నారు. అయితే సమాచారం ప్రకారం స్పెయిన్‌లోని జమోరా నగరంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12:40 గంటల ప్రాంతంలో కారు అదుపుతప్పి మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తుంది. విషాదకరమైన విషయం ఏంటంటే డియోగో జోటా కొద్ది రోజుల క్రితమే తన చిన్ననాటి స్నేహితురాలు రూట్ కార్డోసోను పెళ్లి చేసుకున్నాడు. ఆండ్రీ సిల్వా కూడా ఒక ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ ప్లేయర్. అతను పోర్చుగీస్ 2వ లీగ్‌లో పెనాఫీల్‌కు ప్రాతినిధ్యం వహించాడు. స్పానిష్ సివిల్ గార్డ్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ప్రమాదం జరిగిన సమయంలో ఇద్దరు అన్నదమ్ములు లంబోర్గిని కారులో ఉన్నారు. అంతేకాకుండా కార్ ఓవర్‌టేక్ చేస్తున్నప్పుడు టైర్ పేలిపోవడంతో కారు రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. దీంతో కారులో మంటలు వ్యాపించాయి. "మాకు అందిన సమాచారం ప్రకారం, జమోరా ప్రావిన్స్‌లోని సెర్నాడిల్లా మున్సిపాలిటీలో అర్ధరాత్రి 00:30 %దీూ% సమయంలో ఒక లంబోర్గిని కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. ఓవర్‌టేక్ చేస్తున్నప్పుడు టైర్ పేలిపోవడంతో కారు రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. దీంతో కారు మంటల్లో చిక్కుకుని, అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు మరణించారు" అని ఒక పోలీస్ అధికారి తెలిపారు. పోర్చుగీస్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ ధృవీకరణ: ప్రమాదం గురించి వార్తలు వచ్చిన వెంటనే పోర్చుగీస్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ డియోగో జోటా మరణాన్ని ధృవీకరించింది. ఫెడరేషన్ అధ్యక్షుడు పెడ్రో ప్రోయెంకా మాట్లాడుతూ, డియోగో జోటాతో పాటు అతని సోదరుడు ఆండ్రీ సిల్వా కూడా మరణించారని తెలిపారు.


"స్పెయిన్‌లో డియోగో జోటా అలాగే ఆండ్రీ సిల్వా మరణాలతో పోర్చుగీస్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ సహా మొత్తం పోర్చుగీస్ ఫుట్‌బాల్ నాశనమైంది. జాతీయ జట్టుకు దాదాపు 50 అంతర్జాతీయ మ్యాచ్‌లతో అద్భుతమైన ఆటగాడి కంటే డియోగో జోటా చాలా ఎక్కువ. డియోగో జోటా ఒక అసాధారణ వ్యక్తి. అతని టీంమేట్స్, ఇతర ప్లేయర్లు కూడా ఎంతో గౌరవించే వ్యక్తి" అని పెడ్రో ప్రోయెంకా తెలిపారు.

# మేకప్పాలా జాగ్రత్తగా వేసుకోవాలి.. లేకుంటే ఉన్న అందమే పోతుంది..!

**హైదరాబాద్ పెన్ పవర్:**మేకప్ అలవాటు లేనివాళ్లు అనుకోకుండా మేకప్? వేసుకోవాల్సి వస్తే... చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. మేకప్ చేసుకోవాలని మనసులో ఉన్నప్పటికీ, నప్పుతుందో లేదో తెలియక చేసుకునేందుకు జంకడం సహజం. అయితే ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. ఇక్కడ చెప్తున్న టిప్స్ బిగినర్స్ కోసమే..!

మేకప్ వేసుకునే ముందు నాణ్యమైన క్లెనర్స్? లేదా టోనర్? తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. దీనినల్ల ముఖంపై జిడ్డు పోయి చర్మరంధ్రాలు శుభ్రం అవుతాయి. ఆ తరువాత మాయిశ్చరైజర్ రాసుకోవాలి. కాలమేదైనా సరే మేర ముందు మాయిశ్చరైజర్ తప్పడినరి. మేకప్ వేసుకోవడానికి కనీసం పావుగంట ముందు లైట్? గా మాయిశ్చరైజ్? రాయాలి. ఇలా చేయడం వల్ల మాయిశ్చరైజర్ ఫేస్? లో బాగా అబ్జార్బ్? అవుతుంది.ఫౌండేషన్: మేకప్ లుక్ బాగుండాలంటే ఫౌండేషన్ ఎంపికపైనా కాస్త దృష్టి పెట్టాలి. సహజ చర్మతత్వం ఉన్నవాళ్లకి ఏ తరహా ఫౌండేషన్ అయినా బాగుంటుంది. అదే పొడి చర్మం ఉన్నవాళ్లకి కాస్త లిక్విడ్ టైప్ ఫౌండేషన్స్ కావాలి. ఆయిలీ స్కిన్ వాళ్లు నూనెలేని లిక్విడ్ ఫౌండేషన్ వేసుకుంటే బాగుంటుంది. మొటిమల సమస్యలున్న వాళ్లు నాన్?కామిడోజెనిక్ లేదా సాల్సిసిలిక్ యాసిడ్ ఉన్న ఫౌండేషన్స్ ఎంచుకోవాలి. ఫౌండేషన్ ని ఒకేసారి





రాసుకోకుండా.. ముఖమంతా అక్కడక్కడా చిన్న చిన్న ముక్కల్లా స్పాంజ్?తో పెట్టుకోవాలి. ముందుగా నుదురు, ముక్కుకి రెండువైపులా, గడ్డం కింద.. ఇలా ఒకదాని తరువాత ఒకటి స్పాంజ్?తో రాయాలి మెడకింది రంగు ముఖంపై వచ్చే వరకు ఫౌండేషన్? ని స్పాంజ్? తో ముఖంపై అద్దాలి తర్వాత మేకప్ పౌడర్ రాయాలి.

పౌడర్?: మేకప్ పౌడర్ కొద్దిగా తీసుకుని, దేవడ కింది భాగంలో రాసుకుని లైట్ల వెలుతురులో కాకుండా నేచురల్ లైట్ లో నిల్చోవాలి. అది ముఖం ఛాయలో కలిస్తేసరే.... లేదంటే నప్పలేదని అర్థం . పౌడర్ మరీ పల్చగా లేదా మందంగా వేసుకుంటే కళ్ల కింద ఆ తేడా క్లియర్?గా కనిపిస్తుంది. అందుకే కళ్ల అడుగున మాత్రం కొద్దిగా కన్సీలర్ రాయాలి. ఎంత కాస్ట్ లీ పౌడర్ అయినా అందులో ఎంతోకొంత డస్ట్? ఉంటుంది. అది పట్టించుకోకుండా ముఖంపై డైరెక్ట్ గా రాయడం వల్ల ఆ డస్ట్ చర్మరంధ్రాల్లోకి వెళ్లగానే సమస్యలొస్తాయి. అలా కాకూడదంటే ముందుగా పౌడర్ అద్దిన బ్రష్ ని చేతిపై నాలుగైదు సార్లు బ్లెండ్ చేసి ఆతర్వాత ఆదే బ్రష్ తో ముఖంపై రాయాలి..

ఐ మేకప్? : వైట్ కలర్ ఐ- షేడ్ తీసుకుని సన్నటి లేయర్ గా ఐబ్రో షేన్ ఇవ్వాలి. తర్వాత బేస్? కలర్ ఐ షేడ్? ను రాయాలి. కళ్లు చిన్నగా ఉన్నా... పెద్దగా ఉన్నా అందాన్ని తెచ్చిపెట్టాలంటే కాటుక పెట్టుకోవాల్సింది. అందుకోసం నాణ్యమైన ఐ-లైనరిని ఎంచుకోవాలి. దీన్ని వాడేముందు కళ్ల చుట్టూ టిష్యూతో ఓసారి తుడవాలి. ఆపై ఐ-టైనర్? తో అవుట్? లైన్? గీయాలి. అలాగని మరీ దూరంగా కాకుండా వీలైనంత వరకూ కనురెప్పలకు దగ్గరగా గీయడం వల్ల సహజంగా కనిపించొచ్చు. మీ వయసు, రంగుని బట్టి నలుపు, బ్రౌన్?, గ్రే రంగుల్లో ఉండే-లైనర్ ను ఎంచుకోవచ్చు. కళ్లకు మస్కారా వేసుకునేటప్పుడు కనురెప్పల కొసల నుంచి గీయాలి. అది ఆరక ముందే ఐ-ల్యాష్? కర్తర్ ని వాడి ల్యాషె స్ ను వంపు తిప్పాలి. పూర్తిగా ఆరాక అలా చేస్తే కనురెప్పలకున్న వెంట్రుకలు రాలిపోతాయి. మేకప్ అంతా అయ్యాకే ఐషాడో వాడాలి. ఇలా చేయడం వల్ల కళ్లు తాజాగా కనిపిస్తాయి.

**చీర్స్?:** బుగ్గలపై మేకప్ వేసుకునేటప్పుడు లైట్ స్మైల్ ఇవ్వాలి. అప్పుడు కళ్లకింద బాల్? లా వస్తుంది. దానిపై లైట్ పింక్ కలర్ లేదా స్కిన్ కలర్?ని రాయాలి. మనం నవ్వినప్పుడు.. మాట్లాడినప్పుడు ఎట్రాక్టివ్ గా ఉండాలంటే- జా.లైన్ దగ్గర కూడా రాసుకోవచ్చు.

## ఆధ్యాత్మికం : జీవితం జీవితాన్నే ప్రేమిస్తుంది.. దేనిపైన ఆధారపడి బతుకుతున్నామో గుర్తించుకోవాలా..?




**హైదరాబాద్ పెన్ పవర్:**కోవిడ్ వచ్చేంత వరకు చాలామందికి జీవితం విలువ ఏంటో అర్థం కాలేదు. భౌతిక అభివృద్ధిని సూచించే జీడీపీ, జీఎస్? పీ లాంటివన్నీ జీవితం తాలూకు ప్రేమ ముందు చిన్నబోయాయి. ప్రపంచంలో ఉన్న ప్రభుత్వాలన్నీ తమ ఎకనామిక్ ప్లాన్స్ అన్నింటినీ హోల్డ్?లో పెట్టి... మనుషుల ప్రాణాలు కాపాడేందుకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం మొదలు పెట్టాయి. జీవితం... జీవితాన్నే ప్రేమిస్తుంది. ఈ యూనివర్సల్ లా... 'ఏకో ఫిలాసఫీ' నుంచి పుట్టింది.

ఎపుడైతే జీవితం... జీవితాన్ని ప్రేమిస్తుందో అప్పుడు మనం ప్రతిచోట జీవితాన్ని చూస్తాం. కేవలం మనిషి జీవితమే కాదు. ఈ జీవావరణంలో ఉన్న ప్రతి జీవి జీవితాన్ని చూస్తాం. భూమికి అవతల, గ్రహాల్లోనూ జీవితాన్ని చూస్తాం. ఏ జీవి కూడా ఇతర జీవులు మీద ఆధారపడకుండా ఇండిపెండెంట్ గా బ్రతకలేదు. ప్రతి జీవి ఇతర జీవుల మీద ఆధారపడి బతుకుతుంది.ఇదే జీవవైవిధ్యం, అభివృద్ధి కంటే ఇదే ముఖ్యమైనది. ఎందుకంటే 'మోనో కల్చర్' నుంచి ఈ సృష్టి ఉద్భవించలేదు. మనం దేనిమీద ఆధారపడి బతుకుతున్నామో ఒకసారి లోతుగా పరిశీలించుకుంటే.. భూమ్మీద అన్ని జీవాలూ బతుకుతాయి.

**అన్వేషణ**

భూమి లాంటి ఇంకేదైనా ఉందా?. ఉంటే అక్కడ మనలాగే మనుషులుఉన్నారా? అని ఇతర గ్రహాల గురించి ఎందుకు అన్వేషిస్తాం! అంటే కారణం జీవితం... జీవితాన్ని ప్రేమిస్తుంది. మన ఎగ్జయిట్?మెంట్, క్యూరియాసిటీకి ఎలాంటి హద్దులు లేవు. అడవి నుంచి, నదీ తీరాల నుంచి నడిచొచ్చిన మనిషి ప్రయాణంలోకి తొంగి చూస్తే మనం చాలా థ్రిల్ పీలపుతాం. మార్స్? మీద కూడా ఎప్పుడో ఒకప్పుడు జీవం ఉండేదేమో..! ఇప్పటికీ కంటికి కనపడని సూక్ష్మ జీవులేమైనా అక్కడ ఉన్నాయేమో! మనకు తెలియదు కదా!

శని గ్రహానికి ఉన్న ఒక ఉపగ్రహంపై అచ్చంగా భూమి మీద ఉన్న వాతావరణమే ఉందని సైంటిస్టులు చెప్తే ఎగిరి గంతేస్తాం. ఒకవేళ చంద్రయాన్ మిషన్ చంద్రుని మీద బతికేందుకు అనువైన వాతావరణం ఉందని, నీళ్ల జాడలు ఉన్నాయని చెప్తే.. వెంటనే ఈ విశ్వంలో మనం ఒంటరివాళ్లం కాదుఅని ఒక ఆశ పుడుతుంది. ఈ క్యూరియాసిటీ, ఎగ్జయిట్ మెంట్, ఉత్సాహం, సంతోషం అన్ని యూనివర్సల్ లా వల్లే పుడతాయి. ఆకాశం అందుల వరకు జీవితం విస్తరించి ఉంది. అందుకే భూమికి పరిమితం కావడంలో జీవితం సంతృప్తి చెందదు. కాబట్టి, ఎప్పుడూ తన రెక్కల్ని ఇతర కోణాలకు విస్తరించడానికి ప్రయత్నిస్తుంది. కారణం జీవితం. ..జీవితాన్ని ప్రేమించడమే!

## మా ఊర్లో ఉంటూ.. మా భాష మాట్లాడవా : రెస్టారెంట్ యజమానిని చితక్కొట్టారు




**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలో ఇప్పుడు భాషా ప్రియుల ప్రేమ రోజు రోజుకు పెరిగిపోతుంది.. మొన్నటికి మొన్న బెంగళూరులో కన్నడ భాష మాట్లాడలేదని బ్యాంక్ ఉద్యోగిపై దాడి, ఆ తర్వాత బదిలీ చకచకా జరిగిపోయాయి. ఇప్పుడు మహారాష్ట్రలోనూ ఇలాంటి ఘటన పెద్ద స్థాయిలో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే..

మహారాష్ట్రలోని థానే జిల్లాలోని మీరా భయందర్ సిటీ.. ఇది మున్సిపల్ కార్పొరేషన్. పెద్ద నగరమే. ఈ సిటీలో ఓ పెద్ద రెస్టారెంట్ ఉంది. ఇక్కడ యజమాని, అందులో పని చేసే సిబ్బంది హిందీ మాట్లాడుతున్నారు.. ఈ క్రమంలోనే మహారాష్ట్ర నవ నిర్మాణ సేన (%వీచీూ%)కు సంబంధించిన సభ్యులు రెస్టారెంట్ కు వచ్చారు. మా ఊర్లో ఉంటున్నావ్.. ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్నావ్.. నువ్వు మరాఠీ భాష ఎందుకు మాట్లాడవు.. హిందీనే ఎందుకు మాట్లాడుతున్నావ్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. పదే పదే వార్నింగ్ ఇచ్చినా యజమాని, సిబ్బంది మరాఠీ భాష మాట్లాడటం లేదనే కోపంతో.. జూలై ఒకటో తేదీన నవ నిర్మాణ సేనకు చెందిన కార్యకర్తలు యజమానిపై దాడి చేశారు. దీనిపై యజమాని వివరణ ఇస్తూ.. మహారాష్ట్రలో అన్ని భాషలు మాట్లాడతారు.. నేను వ్యాపారం చేసుకుంటున్నాను.. మరాఠీ భాష ఒక్కటే మాట్లాడాలి అంటే ఎలా అంటూ చెప్పుకొచ్చాడు. రెస్టారెంట్ యజమాని వివరణతో మరింత రెచ్చిపోయారు నవ నిర్మాణ సేన కార్యకర్తలు. అన్ని భాషలు మాట్లాడేది ఏంటీ అంటూ యజమానిని చితక్కొట్టారు. రెస్టారెంట్ పై దాడి చేసి కొన్ని వస్తువులు పగలగొట్టారు. యజమానిని చెంపదెబ్బలు కొడుతున్న వీడియో వైరల్ అయ్యింది. మరాఠీ భాష వివాదంపై మీరా భయందర్ ఏరియాలోని అన్ని రెస్టారెంట్ ఓనర్లు, ఇతర వ్యాపారులు మండిపోతున్నారు. హిందూసేనల పేరుతో ఈ దౌర్జన్యం ఏంటని ప్రశ్నిస్తూ.. దాడులను ఖండిస్తూ ఏకంగా బంద్ కు పిలుపునిచ్చారు. జూలై 3వ తేదీన అన్ని షాపులు మూసివేశారు. మరాఠీ భాష మాత్రమే మాట్లాడాలంటూ దాడులు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. ఇలాగే కొనసాగితే వ్యాపారాలు మూసేస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు వ్యాపారులు.

నవ నిర్మాణ సేన పేరుతో.. మరాఠీ భాషనే మాట్లాడాలనే బలవంతపు
దాడులపై జనం కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్ర అందరిదీ అని.. అన్ని ప్రాంతాల నుంచి జనం వస్తుంటారని.. అలాంటప్పుడు మరాఠీ భాషనే మాట్లాడాలనే ఆంక్షలు విధించటం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి దాడులు కొనసాగితే భవిష్యత్ లో ఇబ్బందులు వస్తాయంటూ జనం నుంచి కూడా నిరసనలు వ్యక్తం కావటం విశేషం.

# ఖర్గేకు కవిత లేఖ.. తీవ్రంగా స్పందించిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలు ఎందుకు గుర్తుకురాలేదని కాంగ్రెస్ ప్రశ్న
- స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆరేనని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ
- మహిళా మంత్రి లేనప్పుడు కవిత ఎందుకు స్పందించలేదని నిలదీత



**హైదరాబాద్ పెన్ పవర్:**బీసీ రిజర్వేషన్ల అంశంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాయడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. కవిత చర్య హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి పట్టించుకోని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఏ హోదాలో కవిత ఈ లేఖ రాశారో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకురాలిగానా? లేక జాగృతి అధ్యక్షురాలిగానా? అని ఆయన ప్రశ్నించారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 21 శాతానికి కుదించారని, ఆ నిర్ణయం తీసుకున్నప్పుడు కవిత ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు.

అంతేగాక 2014 నుంచి 2018 మధ్య రాష్ట్ర క్యాబినెట్‌లో ఒక్క మహిళకు కూడా ప్రాతినిధ్యం లేనప్పుడు, మహిళా ఉద్యమ నాయకురాలిగా చెప్పుకునే కవిత ఎందుకు స్పందించలేదని ఆయన విమర్శించారు. సాటి మహిళలకు అన్యాయం జరుగుతున్నప్పుడు మాట్లాడని కవితకు ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.

# గ్రూప్-1 వివాదం.. కోర్టులో వాదనలు వినిపించిన టీజీపీఎస్సీ

- గ్రూప్-1 పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో కొనసాగుతున్న విచారణ
- టీజీపీఎస్సీ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి
- కోఠి సెంటర్ నుంచి ఎక్కువమంది ఎంపికయ్యారన్న ఆరోపణల ఖండన
- అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి వ్యత్యాసం లేదని స్పష్టీకరణ
- ఉద్యోగం రానివారే అనుమానాలతో పిటిషన్లు వేశారని కోర్టుకు వెల్లడి




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరపున సీనియర్ న్యాయవాది ఎస్. నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. గ్రూప్-1 ఎంపికల విషయంలో వస్తున్న ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని, అవన్నీ కేవలం అపోహలు మాత్రమేనని ఆయన కోర్టుకు స్పష్టం చేశారు.

ముఖ్యంగా, కోఠిలోని ఒకే పరీక్షా కేంద్రం నుంచి ఎక్కువ మంది అభ్యర్థులు ఎంపికయ్యారంటూ వస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. కోఠిలో ఉన్న రెండు కేంద్రాలను కేవలం మహిళా అభ్యర్థుల సౌకర్యం కోసమే కేటాయించామని తెలిపారు. ఆ కేంద్రాల నుంచి దాదాపు 1,500 మంది మెయిన్స్ పరీక్ష రాయగా, ఇతర కేంద్రాల నుంచి అంతకంటే ఎక్కువ సంఖ్యలోనే అభ్యర్థులు ఎంపికయ్యారని వివరించారు.

పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్యలోనూ ఎటువంటి తేడాలు లేవని నిరంజన్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి పారదర్శకంగా వ్యవహరించామని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపిక కాని కొందరు అభ్యర్థులు నిరాధారమైన అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారని, వారి ఆరోపణలకు సరైన ఆధారాలు లేవని వాదించారు.

## తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు: పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలో వర్ష సూచనలు ఉన్నాయి. రుతుపవన ద్రోణి ప్రభావంతో రాగల మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు కొన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

వాతావరణ శాఖ అంచనా ప్రకారం గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలతో పాటు నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, సంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ సమయంలో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది.

## నారాయణమూర్తి చెప్పింది ఒకటి.. కానీ ఇన్ఫోసిస్ చేస్తోంది మరొకటి.. టెక్కీలకు వార్నింగ్ బెల్..

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో టాప్ ఐటీ కంపెనీల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఇన్ఫోసిస్ కంపెనీ సహ వ్యవస్థాపకుల్లో ఒకరైన నారాయణమూర్తి దేశంలో యువత వారానికి 70 గంటలు పనిచేయాలని, వారంలో ఆరు రోజులు పని ఉండాలని పలు సందర్భాల్లో చెప్పారు. ఆయన మాత్రం కంపెనీ ఫస్ట్ పర్సనల్ లైఫ్ నెక్స్ట్ అనే ధోరణిని వ్యక్తం చేయటంతో దానిపై టెక్కీలతో పాటు డాక్టర్లు కూడా ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అయితే మరో పక్క ఎన్ఆర్ నారాయణమూర్తి స్థాపించిన ఇన్ఫోసిస్ సంస్థ మాత్రం ఆయన ఆలోచనలకు దూరంగా ఉంది. తాజాగా టెక్ దిగ్గజం తన ఉద్యోగులతో కొత్త పాలసీని వివరాలను పంచుకుంది. ఇందులో ఇంటి నుంచి పనిచేస్తున్న ఉద్యోగులను వాస్తవ వర్కింగ్ గంటల కంటే ఎక్కువ సమయం పని చేయవద్దని కోరింది. ఎక్కువ పనిగంటల ఒత్తిడి ఆరోగ్యాన్ని

దెబ్బతీయటమే కాకుండా ఉద్యోగుల వర్క్ లైఫ్ బ్యాలెన్స్ దెబ్బతింటుందని కంపెనీ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిని తప్పనిసరిగా పాటించాలని నిర్ధేశించిన పనిగంటల్లో మాత్రమే వర్క్ చేయాలని మెయిల్ ద్వారా టెక్కీలకు తెలిపింది.

ఇందులో భాగంగా కంపెనీ తన ఉద్యోగులు ఉపయోగించే పరికరాల్లో వారు రోజులో 9 గంటల 15 నిమిషాల కంటే ఎక్కువ వర్క్ చేస్తుంటే వారికి వార్నింగ్ పంపించేలా కొత్త అలర్ట్ సిస్టమ్ తీసుకొచ్చింది. ప్రస్తుతం కంపెనీకి ప్రపంచ వ్యాప్తంగా 3లక్షల 24వేల మంది ఉద్యోగులు ఉన్నారు. యువత అధిక పని ఒత్తిడి కారణంగా అనారోగ్యాలకు గురవుతున్నారని వస్తున్న తాజా రిపోర్టులతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

అయితే కంపెనీ ఉద్యోగులకు చేసిన సూచన నారాయణమూర్తి కోరుకున్న వారానికి 70 గంటల పనికి భిన్నంగా ఉండటంపై కొంత చర్చ జరుగుతోంది. మొత్తానికి కంపెనీ కూడా వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ప్రాముఖ్యతను గుర్తించటంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వల్లభనేని వంశీ సైలెంటా..? వైలంటా..? వాట్ నెక్స్ట్!



**హైదరాబాద్ పెన్ పవర్:**గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేశ్ మెయిన్ టార్గెట్ లో ఒకరైన వంశీ బుధవారం బెయిలుపై జైలు నుంచి విడుదలైన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కువ రోజులు జైలులో ఉన్న ఏకైక నాయకుడు వల్లభనేని వంశీ. గత ఫిబ్రవరిలో కిడ్నాప్ కేసులో వంశీని అరెస్టుచేసి ఆ తర్వాత 11 కేసుల్లో ఆయనపై పీటీ వారంట్లు దాఖలు చేశారు. అలా దాదాపు 139 రోజులు వంశీ జైలు జీవితం గడిపారు. ఎట్టకేలకు ఆయన చేసిన న్యాయపోరాటం ఫలించి బుధవారం బెయిలుపై విడుదలయ్యారు.

అయితే జైలు నుంచి విడుదలైన వంశీ సైలెంటుగా ఇంటికి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఆయనను కలిసేందుకు వైసీపీ నేతలు, కార్యకర్తలు వంశీ నివాసానికి వెళ్లగా వారితో కొద్దిసేపు మాట్లాడి మళ్లీ ఇంటి లోపలకు వెళ్లిపోయారు. నాలుగు నెలలు జైలులో ఉండటం, ఆరోగ్యం క్షీణించడంతో వంశీ బాగా నీరసించిపోయినట్లు కనిపిస్తున్నారు. అయితే ఆయన ఇలా మౌనంగా ఎన్నాళ్లు ఉంటారనే ప్రశ్న తలెత్తుతోంది. ఫైర్ బ్రాండ్ నాయకుడిగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న వంశీ.. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాల నుంచి తప్పుకుంటానని తన సన్నిహిత వర్గాలతో చెప్పినట్లు గతంలో ప్రచారం జరిగింది.

గత ప్రభుత్వంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబంపై దారుణ వ్యాఖ్యలతో వంశీ అప్రతిష్ఠ మూటగట్టుకున్నారు. ఆయనను జైలుకు పంపడానికి ప్రధాన కారణం నాటి వ్యాఖ్యలే అయినా, వంశీపై వేర్వేరు కేసులు నమోదు చేశారు. 2023 ఫిబ్రవరిలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి, ఆ తర్వాత ఆ కేసును రాజీ చేసుకునే క్రమంలో ఫిర్యాదుదారు సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశారంటూ ప్రభుత్వం అభియోగాలు మోపింది. ఈ కేసులోనే అరెస్టుచేసి ఆ తర్వాత వరుస కేసులతో బెంబేలెత్తించింది. అయితే ఈ పరిణామాలను ముందుగానే ఊహించిన వంశీ గత ఏడాది ఎన్నికలు అయిన అనంతరం రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పేవారని అంటున్నారు. అయితే ఇప్పుడు పరిస్థితుల నుంచి ఆయన తప్పించుకునే అవకాశం లేకపోవడంతో తప్పనిసరిగా రాజకీయాల్లో కొనసాగాల్సిన పరిస్థితి ఉందంటున్నారు.

జైలు నుంచి విడుదలైన తర్వాత ఆయన యథావిధిగా మళ్లీ తన దూకుడును కొనసాగిస్తారా? లేక సైలెంటుగా పావులు కదుపుతూ రాజకీయంగా బలం పెంచుకునేలా ప్రయత్నిస్తారా? అన్నది అందరిలో ఆసక్తి పెంచుతోంది. అరెస్టు తర్వాత వైసీపీ అనుకూల వర్గాల్లో వంశీపై సానుభూతి వ్యక్తమవుతోంది. అయితే ఆయన అరెస్టు, ఆ తర్వాత విడుదలైన సమయంలో ప్రజల నుంచి ఎటువంటి అనుకూల, వ్యతిరేక భావనలు వ్యక్తం కాలేదన్న విషయాన్ని పరిశీలకులు ప్రస్తావిస్తున్నారు. దీంతో సమయం చూసుకుని ఆయన క్షేత్ర స్థాయి రాజకీయాలను మొదలు పెట్టాలని సన్నిహితులు సూచిస్తున్నట్లు సమాచారం.దాదాపు 15 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్న వంశీకి గన్నవరంలో భారీగా అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా ఆయన సొంత సామాజికవర్గంలో చాలా మంది అనుకూలంగా వ్యవహరించేవారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబుతో విభేదాల వల్ల వీరిలో చాలా మంది దూరమైనట్లు చెబుతున్నారు. అయితే వంశీ అరెస్టు తర్వాత ఇటువంటి వారు కూడా ఇప్పుడు సానుభూతి చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా గన్నవరంలో ఎమ్మెల్యేతో పొసగక గతంలో వంశీతో కలిసి పనిచేసిన వారు కూడా ఇప్పుడు వైఖరి మార్చుకుంటున్నారని అంటున్నారు. అయితే వంశీ నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే ఢీకొట్టడంతో ఆయన సామాజికవర్గం బహిరంగంగా మద్దతు ఇస్తుందా? లేదా? అన్న సంశయం కొనసాగుతోందని అంటున్నారు.

ఈ పరిస్థితుల్లో తాను తెరవెనుక ఉండి భార్య పంకజశ్రీని రాజకీయంగా యాక్టివ్ చేయాలని వంశీ ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. దీనివల్ల తన సామాజికవర్గం కూడా కలిసివచ్చే అవకాశం ఉందని, గతంలో తాను చేసిన వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టి కూడా మళ్లుతుందని ఆయన వ్యూహంగా చెబుతున్నారు. వాస్తవానికి ఎన్నికల్లో ఓటమి తర్వాత తనను వదిలేస్తే అమెరికా వెళ్లి వ్యాపారం చేసుకొందామని వంశీ భావించారని, ఈ విషయాన్ని అప్పట్లోనే టీడీపీ అధినేత చంద్రబాబు దృష్టికి కూడా తీసుకువెళ్లారని అంటున్నారు. అయితే వంశీని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని ప్రభుత్వం నుంచి సంకేతాలు రావడంతో ఆయన అమెరికా వెళ్లేందుకు ఈబీ-5 (%జుదీ%-5) వీసా పొందాలని భావించిన్నట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. అమెరికాలో పెట్టుబడులు పెట్టేవారికి ఈబీ-5 వీసా మంజూరు చేస్తారు. ఈ వీసా వచ్చిన వారు గ్రీన్ కార్డు పొందవచ్చు. దీని కోసం వంశీ సుమారు రూ.20 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు ప్రచారం జరిగింది. అయితే ఆ వీసా ప్రక్రియ ఆలస్యం కావడం, వంశీ అరెస్టు కావడం జరిగిపోయింది. ఇప్పుడు ఆయన అమెరికా వెళ్లేందుకు న్యాయపరమైన చిక్కులు ఉండటంతో ఇక్కడ మనుగడ సాగించాలంటే తప్పనిసరిగా రాజకీయాల్లో కొనసాగాల్సిన పరిస్థితి నెలకుందని అంటున్నారు. దీంతో సినీ నటుడు పోసాని మాదిరిగా రాజకీయ అస్త్ర సన్యాసం చేయకుండా, తన భార్య ద్వారా రాజకీయాల్లో పునఃవైభవం సాధించేలా వంశీ వ్యూహాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు.

# శ్రీవారి టికెట్ల పేరుతో మోసాలు : తిరుమల దర్శనానికి వచ్చి షాక్ అయిన కుటుంబం.. ఒరిజినల్ లాగే ఉన్న నకిలీ టికెట్లు




**హైదరాబాద్ పెన్ పవర్:**కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీవారి టికెట్ల పేరుతో జరుగుతున్న మోసాలు పెరిగిపోతున్నాయి. శ్రీవారి దర్శనం టికెట్ల పేరుతో భక్తులను నిలువునా దోచుకుంటున్నారు మోసగాళ్లు. ఇవాళ ( జులై 3 ) మరో నకిలీ టికెట్ల మోసం వెలుగులోకి వచ్చింది. శ్రీవారి తోమాల టికెట్ల పేరుతో జరిగిన ఘరానా మోసం బయటపడింది. శ్రీవారి తోమాల టికెట్ల పేరుతో ఓ కుటుంబం నుంచి రూ. 65 వేలు రాబట్టాడు దళారీ. కుటుంబం నుంచి డబ్బులు వసూలు చేసిన మోసగాడు నకిలీ టికెట్లు అంటగట్టాడు. దళారీ చేతిలో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి..

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని తోమాల సేవ, అభిషేక సేవలు తనివి తీరా చూడాలని భావించిన కుటుంబం దళారీ మోసానికి బలయ్యింది.. టికెట్ల కోసం ముందుగా దళారీకి డబ్బులు చెల్లించి తీరా కొండకు చేరుకున్న తర్వాత తాము నీకిలి టికెట్లు కొని మోసపోయామని గ్రహించారు బాధితులు.పది రోజుల ముందే ఒక వ్యక్తి మొబైల్ నుండి వచ్చిన తోమాల, అభిషేక సేవా టికెట్లను తమ ఫోన్ ద్వారా డౌన్లోడ్ చేసుకునే క్రమంలో అవి నకిలీవి అని తేలడంతో విస్తు పోయారు బాధితులు.వెంటనే తిరుమల వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా... ఎక్కడైతే మొబైల్ ట్రాన్సాక్షన్ చేశారో ఆ పరిధి పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వాలని చెప్పారు పోలీసులు.

తెలంగాణలోని సిరిసిల్లకు చెందిన విజయ్ అనే ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి తన మిత్రుడి ద్వారా బాలాజీ అనే దళారీ నంబరు పొందాడు. బాలాజి కోరిన దర్శనం చేయిస్తాడని చెప్పడంతో అతనిని సంప్రదించి పలు దఫాలుగా రూ. 65 పంపాడు. అందుకు పది రోజుల క్రితం విజయ్ కుటుంబ సభ్యులు ఐదు మంది పేర్లతో టీటీడీ లోగో కలిగిన నకిలీ తోమాల సేవ టికెట్లను నెట్ లో తయారు చేసి.. విజయ్ మొబైల్ కి పంపాడు బాలాజీ.

స్వామివారి తోమాల సేవలో పాల్గొనేందుకు బుధవారం ( జులై 2 ) కుటుంబంతో కలిసి తిరుమలకు చేరుకున్నారు విజయ్.ఎందుకైనా మంచిదే అని తిరుపతిలో ఉచిత టైమ్ స్లాట్ టోకెన్లు కూడా తీసుకున్నారు బాధితులు. దర్శనానికి వెళ్లే ముందు బాలాజీకి ఫోన్ చేయగా అతను లిఫ్ట్ చేయకపోగా మెసేజ్ లకు కూడా స్పందించలేదు. దీంతో అనుమానం వచ్చి ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. రెఫరెన్స్ లేకుండా దర్శనం టికెట్ మంజూరు కాదని.. ఎంతటి వీఐపీ అయినా ప్రోటోకాల్ పరిధిలో ఉన్నవారు స్వయంగా వస్తేనే తోమాల లేదా ఇద్దరికి మాత్రమే టికెట్లు మంజూరు చేస్తారని తెలిపారు సిబ్బంది.దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు చేసేదేమీ లేక స్వామివారి ఉచిత దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణం అయ్యారు. దళారీలు శ్రీవారి భక్తులను మోసం చేసేందుకు రక రకాల కొత్త మార్గాలను ఉపయోగించి దోచేస్తున్నారని.. ఇటువంటి మోసాలపై ఇటు టీటీడీ, అటు పోలీసులు బయట వ్యక్తులను నమ్మకండి... టీటీడీ అధికారిక వెబ్సైట్ ద్వారానే దర్శనం టికెట్లను బుక్ చేసుకోవాలని పదే పదే కోరుతున్నప్పటికీ తరచూ ఇలాంటి ఘటనలతో భక్తులు మోసపోతూనే ఉన్నారు. కాగా నకిలీ టికెట్లతో భక్తులను మోసం చేసిన బాలాజీ బ్యాంక్ అకౌంట్ కడప జిల్లా ఒంటిమిట్టలో ఉన్నట్లు తెలిపాడు బాధితుడు.